Y-20

ENTRANCE EXAMINATION 2012

# M.A. TELUGU

**Time: 2 Hours**

**Max.Marks.100**

**HALL TICKET NO.**

1. Enter your Booklet Code and Hall Ticket Number in the appropriate space provided above and on the OMR answer sheet also without fail.
2. Candidates are prohibited from writing their names or any distinctive mark religious or any other type leading to disclosure of their identity in any part of their answer book or objective paper or OMR Answer sheet.
3. Answers are to be marked on the OMR answer sheet following the instructions provided thereupon
4. There are 100 objective type questions in this paper. All are compulsory to all. Each question is worth ONE MARK.
5. Hand over both the question paper booklet and OMR Answer sheet at the end of the examination.
6. No additional sheets will be provided. Rough work can be done in the question paper itself/space provided at the end of the booklet.

# M.A. TELUGU : 2012

OBJECTIVE TYPE QUESTIONS ( MARKS – 100)

క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి నాలుగేసి ప్రత్యామ్నాయ సమాధానాలు ఉన్నాయి. వాటిలో ఒక్కటి సరియైన సమాధానం. దాన్ని గుర్తించి O.M.R. షీట్ లో నింపండి

1 ' ఎరుక గలవాడె ఎచ్చయిన కులజుండు' అని అన్న కవి ఎవరు

A. బద్దెన B. నార్ల C. వేమన D. భర్తృహరి

2. హరిశ్చంద్రోపాఖ్యాన రచయిత ఎవరు

A. గౌరన B. మారన C. సోమన D. సూరన

3. భాస్కర శతక కర్త ఎవరు

A. మారన వెంకయ్య B. రాయని భాస్కరుడు C. యథావాక్కుల అన్నమయ్య D. బద్దె భూపాలుడు

4. ఆంధ్రపితామహ అని ఎవరినంటారు

A. సురవరం ప్రతాపరెడ్డి B. కొమర్రాజు లక్ష్మణరావు

C. మాడపాటి హనుమంతరావు D. వేటూరి ప్రభాకరశాస్త్రి

5. వ్యావహారిక భాషోద్యమాన్ని ప్రారంభించిన వారు

A. కందుకూరి వీరేశలింగం B. గిడుగు రామమూర్తి C. తాపీధర్మారావు D. గురజాడ అప్పారావు

6. వడుగర్ అనగా

A. తమిళులు B. ద్రావిడులు C తెలుగువారు D. కన్నడిగులు

7. 'మార్గ కుమార్గము దేశియ మార్గము' అని అన్నవారు

A. పాల్కురికి సోమన B. తాళ్ళపాక అన్నమయ్య C. మల్లికార్జున పండితుడు D. నన్నె చోడుడు

8. మనోవిశ్లేషణ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టినవారు

A. చామ్ స్కీ B. సిగ్మండ్ ఫ్రాయిడ్ C ఐన్ స్టీన్ D. అరిస్టాటిల్

9. ఇందులో యతి కి బదులుగా ప్రాసయతి వాడవచ్చు

A. ద్విపద B. కందం C. తరువోజ D. ఆటవెలది

10. ఇవి వక్రతమాలు

A. ఏ ఐ B. ఓ ఔ C. ఐ ఔ D. ఏ ఓ

11. 'చేయెత్తి జై కొట్టు తెలుగోడా' అన్న కవి

A. రాయప్రోలు సుబ్బారావు B. వేముల పల్లి శ్రీకృష్ణ C. దాశరథి D. తుమ్మల సీతారామమూర్తి

12. మధ్యాక్కర పద్యం ఉన్న శాసనం -

A. కందుకూరు B. అద్దంకి C. ఎర్రగుడిపాడు D. బెజవాడ

13. తెలుగును ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని మొదట అన్నవారు -

A. నికోలె కాంటె B. హ్యూయన్ త్సాంగ్ C. బార్బోసా D. బిషప్ కాల్డ్ వెల్

14. అగస్త్య భ్రాత కి ఇప్పటి అర్థం -

A. అగస్త్యుని తమ్ముడు B. అగస్త్యుని అన్న C. అసామాన్యుడు D. అనామకుడు

15. వెండి బంగారం మొదలగు కొత్తవృత్తాలతో పద్యాలు రచించినవారు -

A. గిడుగు సీతాపతి B. కొక్కొండ వెంకటరత్నం C. చిలకమర్తి లక్ష్మీ నరసింహం D. వడ్డాది సుబ్బారాయ కవి

16. వాడికి వాడే సాటి – ఇందులోని అలంకారం

A. అతిశయోక్తి B. ఉపమా C అనన్వయం D. ప్రతీపం

17 'ఏ గతి రచయించిరేని సమకాలమువారలు మెచ్చరే కదా' - అని అన్నవారు

A. రామరాజ భూషణుడు B. ధూర్జటి C. చేమకూర వేంకట కవి D. తెనాలి రామకృష్ణుడు

18. ఆంధ్రపండిత భిషక్కుల భాషాభేషజం – అనే గ్రంథరచయిత

A. గిడుగు రామమూర్తి B. వేదం వేంకటరాయ శాస్త్రి

C గురజాడ అప్పారావు D.జయంతి రామయ్య

19. 2010 సాహిత్య అకాడమీ అవార్డు పొందిన నవల -

A. అగ్నిపూలు B. కాలుతున్న పూలతోటC. అంటరాని వసంతం D. అతడు అడవిని జయించాడు

20. 'నిరుపహతి స్థలంబు రమణీప్రియ దూతిక తెచ్చి యిచ్చు కప్పుర విడెమున్' – అన్న కవి

A. పెద్దన B. సోమన C. పోతన D. సూరన

21. తాళ్ళపాక తిమ్మక్క రాసిన సుభద్రాకళ్యాణం ఈ ప్రక్రియకు చెందింది -

A. చంపూ కావ్యం B. పద్య కావ్యం C. వచన కావ్యం D. ద్విపద కావ్యం

22. పిల్లల్లో రాముడే బుద్ధిమంతుడు , జంతువులలో ఆవే సాధుజంతువు – ఇక్కడి అలంకారం

A. దృష్టాంతం B. దీపకం C. నిదర్శన D. తుల్యయోగిత

23. 'చావటానికి మాదగ్గరకు రాకండి బతకటానికి నానాచావు చస్తున్నవాళ్ళం'– అన్న కవయిత్రి

A. ఓల్గా B. జయప్రభ C. విమల D. మందరపు హైమవతి

24. కులమతాలకు కట్టువడని విశ్వనరునిగా తన్ను చెప్పకొన్నవాడు -

A. సి. నా.రె. B. జాషువా C. ఆరుద్ర D. శ్రీ శ్రీ

25. పట్టిమంచం – ఇది ఏ సమాసం

A. ద్వంద్వం B. విభక్తి తత్పురుష C. బహువ్రీహి D. కర్మధారయం

26. పెనుమర్తి విశ్వనాథ శాస్త్రి కలం పేరు -

A. ఆరుద్ర B. ఆత్రేయ C అజంతా D. ఆది విష్ణు

27. 'లలిత స్కంధము కృష్ణమూలము శుకాలాపాభిరామంబు' - ఐనది ఏది

A. మహాభారతము B. శ్రీమద్భాగవతము C. శ్రీమద్రామాయణము D. హరివంశము

28. 'ఏకో రస: కరుణ ఏవ' - అని చెప్పిన వాడు -

A. భోజుడు B. కాళిదాసు C. భవభూతి D. మమ్మటుడు

29. ముద్దుకృష్ణ సంపాదకత్వంలో వచ్చిన పత్రిక -

A. శోభ B. జ్వాల C. మేఖల D. ప్రతిభ

30. మొదటగా కావ్యాత్మను ప్రస్తావించిన వాడు -

A. దండి B. భామహుడు C. వామనుడు D. ఆనంద వర్ధనుడు

31. దైవమిచ్చిన భార్య నవలా రచయిత

A. ఆరుద్ర B. చలం C. గోపీచంద్ D. విశ్వనాథ

32. సింహాసన ద్వాత్రింశిక లోని కథల సంఖ్య -

A. 22 B. 32 C. 23 D. 60

33. 'ఉద్ధతుల మధ్య పేదకు నుండ తరమె' - అని అన్నవాడు

A. తెనాలి రామకృష్ణ కవి B. అల్లసాని పెద్దన C. సంకుసాల నృసింహ కవి D. మంచెళ్ళ వాసుదేవకవి

34. ఖూనీ అనే నాటిక రచయిత -

A. పాలగుమ్మి పద్మరాజు B. పి. వి. రాజమన్నారు C. గొల్లపూడి మారుతి రావు D. గో. రా. శాస్త్రి

35. Folk lore అనే పదాన్ని మొదట వాడినవారు -

A. W.J. Thamas B. Alan Dandus C. Richard M. Darson D. Ramaraju.B.

36. 'సారమతిన్ కవీంద్రులు ప్రసన్న కథా కలితార్థ యుక్తి' .......ఇది ఎవరి కవిత్వాన్ని గురించి చెప్పినది -

A. తిక్కన B. నన్నయ C పోతన D. సోమన

37 'రాజుల్ మత్తులు వారి సేవ నరక ప్రాయంబు' అని అభిప్రాయపడినవారు - Y-20

A. ధూర్జటి B. పోతన C. వేమన D. సోమన

38. త్యాగయ్య రాసిన యక్షగానం -

A. మన్నారుదాస విలాసం B. నౌకా విజయం C సుగ్రీవ విజయం D. విష్ణుమాయా విలాసం

39. గర్భ బంధ చిత్ర కవితలను కావ్యంలో మొదటగా ప్రవేశ పెట్టినవాడు -

A. నన్నె చోడుడు B. గణపవరపు వెంకట కవి C. భట్టు మూర్తి D. నంది తిమ్మన

40. నీరసము లో ఉన్న ధ్వనిపరిణామం -

A. స్వరదీర్ఘత B. లోపదీర్ఘతలు C. స్వరభక్తి D. వ్యంజనలోపం

41. ' ఇది కల్పాంతమొ యుమ్మహోగ్ర సలిలం బేకార్ణవాకారమై' – ఈ పాదంలో యతిచెల్లిన స్థానం

A. యుమ్మహోగ్ర B. సలిలం C. సలిలం బేకార్ణవ D. యుమ్మహోగ్ర

42. ఈ కిందివాటిలో సాధురూపం -

A. భానోదయం B. భానుదయం C. భానూదయం D. భాన్వుదయం

43. 'పుడమితల్లి కి పురిటి నొప్పులు కొత్తసృష్టిని స్ఫురింపించాయి' - అన్న కవి

A. పఠాభి B. శ్రీ శ్రీ C. శిష్లా D. తిలక్

44. ఆంధ్రుల సాంఘిక చరిత్ర – గ్రంథ రచయిత

A. బిరుదరాజు రామరాజు B. పింగళి లక్ష్మీ కాంతం

C. సురవరం ప్రతాప రెడ్డి D. మల్లంపల్లి సోమశేఖర శర్మ

45. 'పూతమెరుగులున్ పసరుపూపబెడంగులు' .... అని కవిత్వాన్ని వివరించినవారు

A. రామరాజ భూషణుడు B. చామకూర వేంకట కవి C. శ్రీకృష్ణదేవరాయలు D. అల్లసాని పెద్దన

46. 'ఉదయం రాదనుకోవడం నిరాశ ఉదయించి అట్లానే ఉండాలనుకోవడం దురాశ' - అని అన్నవాడు

A. దాశరథి B. శ్రీ శ్రీ C జ్వాలాముఖి D. కాళోజీ

47. విష్ణుచిత్తీయం ఈ పేరుతో ప్రసిద్ధికెక్కింది -

A.ఆముక్త మాల్యద B. విష్ణుమాయా విలాసము C. హరి వంశము D. విష్ణు పురాణము

48. పల్లెటూళ్ల పట్టుదల అనే నాటిక రాసిన వారు -

A.కొప్పరపు కవులు B. వేంకటరామకృష్ణకవులు C పింగళి కాటూరి కవులు D. తిరుపతి వేంకటకవులు

49. అనాదృత సాహిత్యమని దీన్ని వ్యవహరిస్తారు -

A. ద్విపద సాహిత్యం B. జానపద సాహిత్యం C. పదసాహిత్యం D. దేశి సాహిత్యం

50. 'దీనిం దెనింగించి నా జననంబున్ సఫలంబు చేసెద పునర్జన్మంబు లేకుండగన్' - అన్నవాడు

A. అన్నమయ్య B. శ్రీనాథుడు C. పిల్లమర్రి పిన వీరభద్రుడు D. పోతన

51. నిశ్చింతుడై కళలలో ఆసక్తితో సుఖంగా కాలంగడిపే నాయకుడు -

A. ధీరోదాత్తుడు B. ధీరలలితుడు C. ధీరశాంతుడు D. ధీరోద్ధతుడు

52 'స్తుతమతియైన యాంధ్ర కవి ధూర్జటి పల్కులకు' కల్గిందేమిటి ------

A. అర్థగాంభీర్యం B. ఉభయవాక్ ప్రౌఢి C. మాధురీమహిమ D. సాహిత్యసౌరభం

53. వీరిలో దక్షిణ నాయకుడు -

A. ప్రవరుడు B. అర్జునుడు C. వసురాజు D. ప్రద్యుమ్నుడు

54. ఉపధ అంటే -

A. ప్రాసపూర్వాక్షరం B. ద్విరుక్తంలో పరవర్ణం C. తుదివర్ణం D. తుదివర్ణానికి ముందు వర్ణం

55 ఇది శబ్దపల్లవానికి ఉదాహరణం

A. గీపెట్టు B. అగ్గిపెట్టె C. కూర్చుండు D. శయనించు

56 నా మనస్సులో కోరిక కలిగింది - ఇందులో మనస్సు ఏకారకం -

A. కరణం B. అధికరణం C కర్మ D. కర్త

57 రోషనార నాటకం రాసినవారు -

A.నోమరాజు రామానుజరావు B. వేదం వేంకటరాయ శాస్త్రి C. కొప్పరపు కవులు D. దోనేపూడి రాజారావు

58 తేనెమనసులు – ఏ సమాసం

A. ఉపమాన ఉత్తరపదకర్మధారయం B. విశేషణ పూర్వపద కర్మధారయం

C ఉపమాన పూర్వపద కర్మధారయం D. సంభావనాపూర్వపద కర్మధారయం

59 భరతవాక్యానికి ఇప్పటి వాడుకలోని అర్థం -

A. భరతుని వాక్యం B. నటునివాక్యం C. భరతనాట్యంలోనివాక్యం D. ముగింపు

60 అభినవ వేమన శతక కర్త -

A. రవ్వా శ్రీహరి B. గరికపాటి నరసింహారావు C. బేతవోలు రామబ్రహ్మం D. కాళూరి హనుమంతరావు

61 హా హా హూ హూ - నవలారచయిత

A. చలం B. రా వి శాస్త్రి C. గోపీచంద్ D. విశ్వనాథ

62 'శ్రీగాంధీనామం మరువాం మరువాం సిద్ధము జైలుకు వెరువాం వెరువాం' – అన్నకవి

A. చిలకమర్తి లక్ష్మీనరసింహం B. దామరాజు పుండరీకాక్షుడు

C. గరిమెళ్ళ సత్యనారాయణ D. తుమ్మల సీతారామమూర్తి

63 ఆంగ్లేయుల పాలనలో నిషేధింపబడిన నవల

A. మాలపల్లి B. వివేక చంద్రిక C. శ్రీరంగరాజచరిత్ర D. మాయావి

64.రక్త కన్నీరు నాటక రచయిత -

A. ఆత్రేయ B. పాలగుమ్మి పద్మరాజు C. కాళ్లకూరి నారాయణరావు D. గొల్లపూడి మారుతిరావు

65 హేతువాద భూమికతో నాటకరచన చేసినవారు -

A. కొడవటిగంటి కుటుంబరావు B. కొర్రపాటి గంగాధరరావు C. త్రిపురనేని రామస్వామి D. డి వి నరసరాజు

66. హరిజన శతక రచయిత -

A. జాషువ B. బోయి భీమన్న C. మోదుకూరి జాన్సన్ D. కుసుమ ధర్మన్న

67 శ్రీకృష్ణలీలాతరంగాలు రాసినవారు -

A. క్షేత్రయ్య B. నారాయణ తీర్థులు C. చైతన్యప్రభువు D. సిద్ధేంద్రయోగి

68 'ఒకవీరుడు మరణిస్తే వేలకొలది ప్రభవింతురు' – అన్న కవి

A. శ్రీ శ్రీ B. దాశరథి C ఆరుద్ర D. సోమసుందర్

69 కరుణరసానికి స్థాయిభావం -

A. ఉత్సాహం B. అద్భుతం C. శోకం D. భయం

70 ఇది వ్యాకరణరీత్యా అసాధువు

A. మనో రథము B.తపోధికుడు C. వయో పరిమితి D. మహోదధి

71. నన్నయ భారతం అరణ్యపర్వం ఇక్కడితో పూర్తయింది -

A. ఆశ్వాసం 4, పద్యం 143 B. ఆశ్వాసం. 4, పద్యం. 142 C. 3 ఆశ్వాసం D. ఆశ్వాసం 4, పద్యం 140

72. సరస్వతీ నారద సంవాదం – గ్రంథకర్త

A. గురజాడ B. రఘునాథ నాయకుడు C. కందుకూరి D. ముద్దుపళని

73. రెండుపాదాలు మకుటంగా కల శతకం -

A. భాస్కరశతకం B. సర్వేశ్వర శతకం C. దాశరథి శతకం D. ఆంధ్రనాయక శతకం

74. కవికర్ణ రసాయనం లోని ఇతివృత్తం -

A. బలిచక్రవర్తి కథ B. మాంధాత చరిత్ర C. పూర్వకవుల గాథలు D. సగర చక్రవర్తి కథ

75. ఈ కింది పదాల వరుసలో ఇమడనిది -

A. అనంగుడు B. మదనుడు C. అనంతుడు D. కందర్పుడు

76 అనంతం అనేది -

A. నఞ్ తత్పురుష B. "ఆత్మకథ " C. అంతంలేనిది D. ఇవన్నీ

77. ఆంగ్లంలో తెలుగుకవుల చరిత్రను మొట్టమొదటగా రాసినవారు -

A. సి.పి. బ్రౌన్ B. కావలి వేంకట రామ స్వామి C. శ్రీనివాస పిళ్ళై D. మెకంజి

78. నెలతిచ్చెను – ఇందలి సంధి

A. అత్వసంధి B. ఇత్వసంధి C. నిత్యసంధి D. విసంధి

79 'ఇది కాఫీ కాదు, అమృతం' – ఇక్కడి అలంకారం

A. ప్రతీపం B. అపహ్నవం C. సందేహం D. ఉత్ప్రేక్ష

80 నందంపూడి శాసనంలో ప్రస్తావింపబడిన కవి –

A. బేతన భట్టు B. అయ్యన భట్టు C. నారాయణ భట్టు D. బాణభట్టు

81. రెండు లేదా అంతకంటె ఎక్కువ ఉన్న హల్లుల జంటలు అర్థభేదంతో వెంట వెంటనే ప్రయోగింపబడితే ఈ అలంకారం అవుతుంది -

A. వృత్త్యనుప్రాస B. లాటానుప్రాస C. ఛేకానుప్రాస D. అంత్యానుప్రాస

82. శీతోష్ణం లోని సమాసం -

A. విశేషణ ఉభయపద కర్మధారయం B. విశేషణ పూర్వపద కర్మధారయం

C. ద్వంద్వం D. ఉపమాన పూర్వపద కర్మధారయం

83. 'తిన్నని సూక్తుల ద్విపద రచింతు' – అని అన్నవారు –

A. కట్టా వరదరాజు B. తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు C. పాల్కురికి సోమనాథుడు D. గోన బుద్ధారెడ్డి

84. వ్యావహారిక భాషా వాదాన్ని సమర్థిస్తూ మినిట్ ఆఫ్ డిసెంట్ - రాసినవారు -

A. గిడుగు రామమూర్తి B. కోలాచలం శ్రీనివాస రావు

C. పి.టి. శ్రీనివాస అయ్యంగార్ D. గురజాడ అప్పారావు

85. సంస్కృత సమశబ్దాలు అచ్చిక శబ్దాలు కలిసిన సమాసం -

A. అచ్చిక సమాసం B. సాంస్కృతిక సమాసం C మిశ్ర సమాసం D. వైరి సమాసం

86 వివేక చంద్రికా విమర్శనం – గ్రంథ రచయిత

A. కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి B. పి. దక్షిణామూర్తి

C. వేదం వేంకటరాయ శాస్త్రి D. పెన్నేటి రామచంద్ర రావు

87 మృచ్ఛకటికమ్ ఈ రూపకభేదానికి చెందినది

A. నాటకము B. ప్రకరణము C. ప్రహసనము D. భాణము

88 నావ శబ్దానికి మూలరూపం -

A. నావి B. నౌక C. నౌ D. నావా

89. గో శబ్దానికి షష్ఠీ బహువచనం -

A. గవానామ్ B. గోనామ్ C. గవీనామ్ D. గవామ్

90. 'కేవల కల్పనా కథలు కృత్రిమ రత్నములు '– అన్న కవి

A. పింగళి సూరన B. చేమకూర వేంకట కవి C. రామరాజ భూషణుడు D. రఘునాథ భూపాలుడు

91. ఎలకూచి బాల సరస్వతి ఈ సంస్థాన కవి

A.గద్వాల B.వెంకటగిరి C. ముక్త్యాల D. జటప్రోలు

92. నన్నయగారి ప్రసన్న కథా కలితార్థ యుక్తి – అనే గ్రంథ రచయిత

A. దివాకర్ల B.విశ్వనాథ C. చెళ్ళపిళ్ళ D. పింగళి-కాటూరి

93. ' పచ్చిబాలెంతరాలు మా భరతమాత '- అన్న కవి

A. వేంకటపార్వతీశ్వర కవులు B. దేవులపల్లి C. జాషువా D. తుమ్మల సీతారామమూర్తి

94. ఇది స్వతంత్ర ప్రయోగార్హత కల ప్రత్యయం -

A. కొఱకు B.కంటె C. నుండి D. అందు

95. 'సువ్వీ సువ్వీ సువ్వాలమ్మా -------' అనే కీర్తన రచయిత -

A. వేటూరి సుందరరామమూర్తి B. రామదాసు

C. తరగొండ వెంగమాంబ D. అన్నమయ్య

96. సరస్వతీ చతుర్ముఖుల ప్రణయ కలహం కల కావ్యం -

A. సరస్వతీ నారద సంవాదం B. కళాపూర్ణోదయం C. ప్రభావతీ ప్రద్యుమ్నం D. బ్రహ్మారాజీయం

97. 'దేశభాషలందు తెలుగు లెస్స' – అని మొదట ప్రకటించిన వాడు -

A. వినుకొండ వల్లభ రాయడు B. శ్రీకృష్ణ దేవరాయలు C. శ్రీనాథుడు D. తెలుంగు రాయడు

98. కథా సరిత్సాగరం రచించినవారు

A. హాలుడు B. గుణాఢ్యుడు C. సోమదేవుడు D. సుబంధు

99. ప్రత్యయ ఆగమ అవ్యయాత్మకమైన ఉత్వవిశిష్ట నకారము -

A. దృతము B. ధ్రుతము C. ద్రుతము D. ధృతము

100. 'సరళముగాగ భావములు జానుతెనుంగున నింపు పెంపుతో' – అన్న కవి

A. పాల్కురికి సోమన B. మల్లికార్జున పండితుడు C. తిక్కన D. నన్నెచోడుడు

-------- // --------